
ప్రజాశక్తి

గురువారం 7 డిసెంబర్ 2023 5 అనంతపురం



హోంగార్డుల సేవలు కీలకం : డిఐజి

అనంతపురం క్రైం : పోలీసు శాఖలో హోంగార్డుల సేవలు ఎంతో కీలకమని డిఐజి ఆర్ఎన్ అమ్మిరెడ్డి తెలిపారు. జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో 61వ హోంగార్డుల ఆవిర్భవ దినోత్సశాన్ని బుధవారం నిర్వహించారు. ఎస్పీ అన్బురాజన్‌తో కలిసి డిఐజి ఈకార్యక్రమంలో పాల్గొన్నారు. ముందుగా... ప్లటూన్ల నుంచి గౌరవ వందనం స్వీకరించి పరేడ్ పరిశీలన వాహనంపై పరేడ్‌ను పరిశీలించారు. అనంతరం డిఐజి ఎస్పీలు హోంగార్డులనుద్దేశించి మాట్లాడారు. హోంగార్డు వ్యవస్థ పోలీసుశాఖలో అంతర్భాగం అన్నారు. పోలీసుశాఖకు హోంగార్డులు కీలకం అన్నారు. విధి నిర్వహణలో ప్రతిభ కనబర్చిన వారికి రివార్డులు, ప్రశంసలు అందిస్తున్నట్లు చెప్పారు. పోలీసు శాఖ ద్వారా హోంగార్డుల కోసం పలు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని చెప్పారు. అనంతరం ఆటల పోటీలు నిర్వహించిన ప్రతిభ కనబరిచిన హోంగార్డులకు డిఐజి, ఎస్పీ చేతుల మీదుగా జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఆర్.విజయ భాస్కర్ రెడ్డి, ఎఆర్ అదనపు ఎస్పీ హనుమంతు, డీఎస్పీలు జి.ప్రసాదరెడ్డి, బివి.శివారెడ్డి, లీగల్ అడ్వైజర్ విష్ణువర్ధన్ రెడ్డి, ఆర్ఐలు హరికృష్ణ, రాముడుతో పాటు ఎస్ఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



అన్నదాతకు పంటనష్ట

పరిహా(ర)సం

మూడొంతుల మందికి పరిహారం లేనట్టే.?

◆ ఈకేవైసి చేయించుకున్న వారు 2.63 లక్షల మంది... పరిహారం అందనున్నది 1.69 లక్షల మందికి

◆ సాగు 6.49 లక్షల ఎకరాలు... పరిహారం 4.42 లక్షల ఎకరాలకు..!

◆ కరువు ప్రతిపాదనలు సిద్ధం చేసిన యంత్రాంగం

◆ రూ.251.20 కోట్ల నష్టపరిహారం అంచనా

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

2023 ఖరీఫ్‌లో తీవ్ర వర్షాభావం నెలకొంది. సీజన్ ప్రారంభం నుంచి ఈ ఏడాది వర్షాలు సరిగా పడలేదు. ఈ నేపథ్యంలో అనంతపురం జిల్లాలో 28 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించారు. దీనికి సంబంధించి నష్ట పరిహారం అంచనాలను రూపొందించాలని నవంబర్ మాసంలో ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇందులో కొన్ని షరతులు కూడా పెట్టింది. ఐదు ఎకరాల వరకే పరిహారాన్ని అంచనా వేయాలని, అందులోనూ 33 శాతానికంటే ఎక్కువ నష్టం ఉన్న పంటలనే పరిగణలోకి తీసుకోవాలని ఇలా అనేక షరతులు పెట్టింది. పరిహారం మొత్తాన్ని కూడా చాలా తక్కువగా ప్రకటించిందని విపక్షాలు తప్పుబట్టాయి. అయినా ఇచ్చిన మార్గదర్శకాల ప్రకారమే అధికారులు అంచనాలను పూర్తి చేశారు. దీని ప్రకారం చూస్తే మూడొంతుల మందికి పరిహారం అందే పరిస్థితి కనిపించడం లేదు.



సాగైంది 6.49 లక్షల ఎకరాలు..
పరిహారం 4.42 లక్షల ఎకరాలకు...

2023 సీజన్ ప్రారంభం నుంచి వర్షాభావమే నెలకొనడంతో సాధారణ సాగులో 69 శాతమే సాగైంది. అంటే ఖరీఫ్‌లో 6.49 లక్షల ఎకరాల్లో పంటలు సాగయ్యాయి. ఇవి కాకుండా 3.05 లక్షల ఎకరాలు ఉద్యానవన పంటలు సాగయ్యాయి. పంటనష్టపరిహారం అంచనాల్లో ఉద్యానవన పంటలు మినహాయించి సాధారణ పంటలకే పరిహారం లెక్కించారు. దీని ప్రకారం చూస్తే 4.42 లక్షల ఎకరాలకు పరిహారం అందుతుందని అధికారులు అంచనా వేశారు. సాగైన దానిలో 68 శాతం పంట విస్తీర్ణానికి పరిహారం రానుంది. ఇక రైతుల వారీగా చూస్తే ఈ-కెవైసి చేయించుకున్న రైతుల సంఖ్య 2.63 లక్షల ఎకరాలుంది. ఇందులో 1.79 లక్షల మంది రైతులకు పరిహారం అందనుంది. అంటే 64 వాతం మంది రైతులకు మాత్రమే పరిహారం అందనుంది. తక్కిన రైతులకు పరిహారం అందే అవకాశాలు కనిపించడం లేదు. దీనికి సంబంధించి రూ.251,20 కోట్లు నష్ట పరిహారానికి ప్రతిపాదనలు పంపించారు.

రైతులందరికీ నష్ట పరిహారమివ్వాలి

ఖరీఫ్‌లో వర్షాభావంతో రైతులందరూ పంటలను నష్టపోయారు. లక్షల రూపాయలు పెట్టుబడులు పెట్టి నష్టపోయి ఉన్నారు. వారందరికీ పరిహారం అందివ్వాలి. అదికూడా స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం పరిహారం ఇవ్వాలని తాము ముందు నుంచే కోరుతున్నాం. ప్రభుత్వం ఇచ్చిన మార్గదర్శకాల ప్రకారం రైతుకు అందే సహాయం నామమాత్రమే. వేరుశనగ సాగుకు ఎకానికి రూ.40 వేల వరకు ఖర్చు వస్తోంది. కాని ప్రభుత్వమిస్తున్న సహాయం రూ.7000 కూడా ఎకరానికి ఉండటం లేదు. అందుకే రైతులను పూర్తి స్థాయిలో ఆదుకోవాలని రైతు సంఘంగా డిమాండ్ చేస్తున్నాం. అది కూడా రైతులందరికీ పరిహారమివ్వాలి.

చంద్రశేఖర్‌రెడ్డి
ఎపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి



కళ్యాణదుర్గంలో ర్యాలీ చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు, విద్యార్థులు



సభలో ప్రసంగిస్తున్న ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓతూరు పరమేష్

ప్రభుత్వ విద్య నిర్వీర్యం

◆ పనికిరాని జీవోలతో విద్యార్థుల భవిష్యత్ అంధకారం

◆ విద్యపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్య వైఖరి

◆ ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓతూరు పరమేష్

◆ కళ్యాణదుర్గంలో ఘనంగా ఎస్ఎఫ్ఐ జిల్లా మహాసభలు ప్రారంభం

◆ విద్యార్థులతో భారీ ర్యాలీ

ప్రజాశక్తి-కళ్యాణదుర్గం

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పనికిరాని జీవోలు తీసుకొచ్చి దేశం, రాష్ట్రంలో ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేసే కుట్రలు చేస్తున్నాయని ఎస్ఎఫ్ఐ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కళ్యాణదుర్గం పట్టణంలో రెండు రోజుల పాటు జరగనున్న ఎస్ఎఫ్ఐ 31వ జిల్లా మహాసభలు బుధవారం నాడు ప్రారంభం అయ్యాయి. మొదటిరోజు పట్టణంలోని వివిధ పాఠశాలల, కళాశాలల విద్యార్థులతో పెద్ద ఎత్తున ర్యాలీ చేపట్టారు. ప్రభుత్వ విద్య పరిరక్షణ కోరుతూ ర్యాలీలో విద్యార్థులు పెద్దఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధానకార్యదర్శి ఓతూరు పరమేష్ మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ , రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చాక నూతన జాతీయ విద్యావిధానం పేరుతో విద్యను ప్రైవేటీకరణ చేయడానికి యత్నిస్తున్నాయన్నారు. ఇందుకు నిదర్శనంగానే జీవో: 77ను ప్రవేశపెట్టి బీసీ విద్యార్థులకు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్పులు రాకుండా ప్రభుత్వాలు కుట్ర చేశాయని మండిపడ్డారు. విభజన హామీల్లో భాగంగా అనంతపురం జిల్లాలో సెంట్రల్‌యూనివర్శిటీ పూర్తి చేయాల్సి ఉండగా ప్రభుత్వం ఇప్పటి వరకు సొంతభవనాన్ని కూడా ఏర్పాటు చేయకపోవడం సిగ్గుచేటన్నారు. వీటిని చూస్తే ప్రభుత్వాలకు విద్యార్థులపై ఎంత ప్రేమ ఉందో ఇట్టే అర్థంచేసుకోవచ్చన్నారు. ప్రభుత్వ విద్యపై నమ్మకం లేక తల్లిదండ్రులు విధిలేని పరిస్థితుల్లో కార్పొరేట్ సంస్థల్లో వారి పిల్లల్ని చేర్పించాల్సిన దుస్థితి నెలకొందన్నారు. ఈ ఏడాడి జిల్లా వ్యాప్తంగా వర్షాలు పడకపోవడంతో తీవ్ర కరువు పరిస్థితులు నెలకొన్నాయి. ఈ పరిస్థితుల్లో రైతులు, కూలీలు వారి పిల్లలను ప్రయివేటు విద్యాసంస్థల్లో చదివించేందుకు అవస్థలు పడుతున్నారన్నారు. ఫీజులు కట్టలేక, పిల్లల్ని చదువు మాన్పించలేక తీవ్ర మానసిక ఒత్తిడికి గురవుతున్నారన్నారు. ప్రయివేటు విద్యాసంస్థల యాజమాన్యాలు విద్యార్థులు చెల్లించాల్సిన ఫీజులను చెల్లించకపో హాల్‌టికెట్ ఇవ్వం, పరీక్షలు రాయనీయం అంటూ మానసిక ఒత్తిడికి గురి చేస్తున్నారన్నారు. ప్రభుత్వ విద్యపై ప్రభుత్వాలు అవలంభిస్తున్న నిర్లక్ష్య విధానాల వల్లే వీరంతా ఇబ్బందులు పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సంవత్సరానికి సంబంధించిన విద్యార్థుల ఫీజులన్నింటినీ ప్రభుత్వమే భరించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కరువు జిల్లాల్లో విద్యార్థులకు ప్రత్యేక స్కాలర్‌షిప్పు కింద రూ.10వేలు వెంటనే అందజేయాలన్నారు. జగనన్న వసతిదీవెన కోసం విద్యార్థుల వద్ద యాజమాన్యాలు జాయింట్ అకౌంట్లు ఓపెన్‌చేయించి ఆయా డబ్బులను విద్యార్థులతో వసూలు చేయకుండా, నేరుగా విద్యార్థుల అకౌంట్లలోనే జమ ఆయ్యే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించకుంటే ఎస్ఎఫ్ఐ తరుపున పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, ఉపాధ్యక్షులు శివ, రమేష్, వంశీ, నాయకులు సిద్ధు, గిరి, శివ, ధనుష్, అరవింద్, ఆదర్శ, నంద, బబాఖలందర్, అనిల్, పవన్ పాల్గొన్నారు.

క్రీడాకారులకు వరం 'ఆడుదాం ఆంధ్రా'

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న క్రీడా సంగ్రామం అడుదాం ఆంధ్రా కార్యక్రమం క్రీడాకారులకు వరంలాంటిదని వైఎస్ఆర్‌సిపి ఐటీ వింగ్ జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్‌రెడ్డి తెలిపారు. బుధవారం నాడు అనంతపురం పట్టణంలో క్రీడాకారులతో సమావేశం నిర్వహించి రిజిస్ట్రేషన్ కార్యక్రమం చేపట్టారు. అర్ట్స్ కళాశాల, జూనియర్ కళాశాల మైదానంలో ఆటగాళ్లకు ఆడుదాం ఆంధ్రా గురించి వివరించారు. రిజిస్టర్ చేసుకుంటే ప్రభుత్వం దగ్గరుండి క్రీడాపరికరాలు ఇచ్చి ప్రోత్సాహక బహుమతులు ఇస్తారన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి ఐటి వింగ్ నాయకులు జ్ఞానేశ్వర్ రెడ్డి, పవన్ కుమార్, నారప్ప, పంచాయతీ సెక్రటరీ మురళీకష్ణ, సచివాలయ సిబ్బంది కేధర్‌నాథ్, క్రీడాకారులు పాల్గొన్నారు.

కుమ్మరులను ఆదుకోవాలి

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

కుమ్మర కుల వృత్తిపై ఆధారపడి జీవిస్తున్నా వారికి ప్రభుత్వం నుంచి ఆర్థిక సబ్సిడీ రుణాలు, ప్రోత్సహకాలు అందించి ఆదుకోవాలని కుమ్మర శాలివాహన సాధికర సమితి రాష్ట్ర కన్వీనర్ మదనపు పోతులయ్య డిమాండ్ చేశారు. బుధవారం ఆ సమితి ఆధ్వర్యంలో 24 డివిజన్‌లో బీసీల భరోసా బాట, బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించి ఇంటింటికీ తిరిగి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కుమ్మర శాలివాహన సాధికార సమితి నాయకులు కిష్ట, మంజునాథ, వెంకటేశు, నారాయణస్వామి, రాజేశ్వరి, సావిత్రి, ఏ.నాగలక్ష్మి, వెంకటలక్ష్మి, సునీతమ్మ, లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీలది న్యాయమైన పోరాటం : టిడిపి

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

సమస్యల పరిష్కారం కోరుతూ ఈ నెల 8 నుంచి అంగన్‌వాడీలు చేపట్టిన నిరవధిక సమ్మె పోరాటం న్యాయమైనదని దీనికి టిడిపి సంపూర్ణ మద్దతు ఉంటుందని ఆపార్టీ రాష్ట్ర నాయకులు కెఎం.జకీవుల్లా తెలిపారు. బుధవారం జిల్లా పరిషత్ ఎదుట ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసిన టిడిపి నేతలను అంగన్‌వాడీలు కలిసి మద్దతు ఇవ్వాలని కోరారు. స్పందించి అంగన్‌వాడీల న్యాయమైన సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని, టిడిపి మద్దతు ఇస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ నాయకులు జయభారతి, లక్ష్మినరసమ్మ, వరలక్ష్మి, సుభాషిని, ఆరిఫా, టిడిపి నేతలు రాయల్ మురళి, కృష్ణకుమార్, ఫిరోజ్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

రేపు 'జగనన్న భూ పంపిణీ'

ప్రజాశక్తి-పెద్దపప్పూరు

మండలం పరిధిలోని అశ్వర్థ నారాయణ స్వామి దేవస్థానం ప్రాంగణంలోని కళ్యాణమండపంలో శుక్రవారం నాడు జగనన్న భూపంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తహశీల్దార్ లక్ష్మీకాంత్ నాయక్ తెలిపారు. కార్యక్రమం నిర్వహణకు సంబంధించి సమావేశ ప్రాంగణ ప్రాంతాన్ని మండల అధ్యక్షులు రామిరెడ్డి, వైసీపీ మండల కన్వీనర్ అమర్నాథ్ రెడ్డి, అశ్వర్థ నారాయణస్వామి దేవస్థానం ఛైర్మన్ శ్రీనివాసులురెడ్డి, రఘునాథ్ రెడ్డితో కలిసి బుధవారం పరిశీలించారు. అనంతరం తహశీల్దార్ విలేకరులతో మాట్లాడుతూ తాడిపత్రి నియోజకవర్గస్థాయి భూ పంపిణీ కార్యక్రమాన్ని శుక్రవారం నాడు ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఆయన చేతుల మీదుగా లబ్ధిదారులకు భూపంపిణీ చేయునట్లు చెప్పారు. నియోజవర్గ స్థాయి లబ్ధిదారులందరూ శుక్రవారం నిర్వహించే జగనన్న భూ పంపిణీ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.



జగనన్న భూ పంపిణీ కార్యక్రమం ఏర్పాట్లను పరిశీలిస్తున్న తహశీల్దార్ తదితరులు



సమావేశంలో మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.రాంభూపాల్

జిల్లా సమగ్రాభివృద్ధి కోసం ఐక్య ఉద్యమాలు

సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.రాంభూపాల్

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

అత్యంత వెనుకబడిన అనంతపురం జిల్లా సమగ్రాభివద్ధి కోసం కలిసి వచ్చే శక్తులతో ఐక్య ఉద్యమాలు నిర్మిద్దామని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి.రాంభూపాల్ తెలిపారు. బుధవారం స్థానిక గణేనాయక్ భవన్‌లో సిపిఎం జిల్లా శాఖ కార్యదర్శుల విస్తత సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి.రాంభూపాల్ మాట్లాడుతూ వ్యవసాయ, పారిశ్రామిక, సేవా రంగాల్లో అనంతపురం జిల్లా వెనుకబడిందన్నారు. వరుస కరువులు వెంటాడుతున్నాయని, ఈ సంవత్సరం కూడా 28 మండలాలను కరువు మండలాలుగా ప్రభుత్వం ప్రకటించిందన్నారు. జిల్లా వ్యవసాయ సాగు భూమిలో కేవలం 3.4 శాతం భూమికి మాత్రమే సాగు నీటి వసతి ఉందన్నారు. రాష్ట్రంలో అతి కనిష్టమన్నారు. వివిధ రకాల ఖనిజ వనరులు జిల్లాలో ఉన్నప్పటికీ పరిశ్రమలు స్థాపించలేదన్నారు. రకరకాల పండ్లు, కాయగూరలు, పూలు పండుతున్నాయని, వీటి ఆధారిత పరిశ్రమలు ఏర్పాటు చేయడం ద్వారా రైతులకు, నిరుద్యోగులకు మేలు జరుగుతుందన్నారు. ప్రాథమిక పాఠశాల నుంచి విశ్వవిద్యాలయం వరకు ప్రభుత్వ విద్య పూర్తిగా బలహీనపడిందన్నారు. దీని వల్ల పేద, దిగువ మధ్యతరగతి ప్రజలపై ప్రతి సంవత్సరం కోట్ల రూపాయల అదనపు భారం పడుతుందన్నారు. ప్రయివేట్, కార్పొరేట్ వైద్యం పెరిగిపోతోందన్నారు. ఈ పరిస్థితుల వల్ల దళిత, గిరిజన, మైనారిటీ, బలహీనవర్గాలకు చెందిన అత్యధిక మంది పేదరికంలో జీవిస్తున్నారని తెలిపారు. అన్ని రంగాల్లో జిల్లా అభివద్ధి కోసం సిపిఎం రూపొందించిన ప్రత్యామ్నాయ విధానాలను విస్తతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. కలిసి వచ్చే శక్తులు, వ్యక్తులతో ఉద్యమాన్ని నిర్మించడానికి కషి చేయాలని కోరారు. అందు కోసం ఈ నెల 14వ తేదీలోపు కలెక్టర్‌కు వినతి పత్రం అందజేస్తామని, 15 నుంచి 20వ తేదీ వరకు రాజకీయ పార్టీల జిల్లా అధ్యక్షులు, కార్యదర్శులకు, 30వ తేదీ లోపు ఎమ్మెల్యేలు, ఎంపీలకు, నియోజకవర్గ ఇన్‌ఛార్జీలకు అర్జీలు ఇవ్వాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.బాలరంగయ్య అధ్యక్షత వహించారు. జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఓ.నల్లప్ప, జిల్లా కమిటీ సభ్యులు రామాంజనేయులు, చంద్రశేఖర్‌రెడ్డి, తరిమెల నాగరాజు, రామిరెడ్డి, భాస్కర్, కృష్ణమూర్తి, నాగమణి, వెంకటనారాయణ, ముస్కిన్, అచ్యుత్, మండల కార్యదర్శులు పోతులయ్య, చెన్నారెడ్డి, విరుపాక్షి, సూరి, శివశంకర్, దస్తగిరి పాల్గొన్నారు.

ఉమ్మడి అనంతలో "ఫెనెస్టా" సేవలు



షోరూంను ప్రారంభిస్తున్న ప్రముఖ వ్యాపారవేత్త టి.వెంకటేష్ గుప్తా ఆయన సతీమణి టీవి.శశి గుప్తా, బి.రవీంద్ర గుప్తా, బి.లక్ష్మి దంపతులు



అనంతపురంలో "ఫెనేస్టా" షోరూం

◆ "ఫెనెస్టా" ఎక్స్‌పీరియన్స్ సెంటర్ నిర్వాహకులు వెంకటసామ్రాట్ గుప్తా

ప్రజాశక్తి అనంతపురం

అంతర్జాతీయంగా గహ నిర్మాణ రంగంలో ఖ్యాతి సంపాదించిన మొట్టమొదటి యూపీవీసీ ఉత్పత్తి రంగ సంస్థ "ఫెనేస్టా" యుపివిసి ఉత్పత్తులను ఉమ్మడి అనంతపురం జిల్లాలో ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చామని ఫెనేస్టా" ఎక్స్‌పీరియన్స్ సెంటర్ నిర్వాహకులు వెంకట సామ్రాట్ గుప్తా, మేనేజింగ్ పార్టనర్ వరలక్ష్మి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దివ్య హోమ్స్ ల్యూషన్స్ ద్వారా ప్రజలకు ఎంతో ప్రతిష్టాత్మకమైన "ఫెనేస్టా" యూపీవీసీ కష్టమైజ్ ఉత్పత్తులను అందిస్తున్నట్లు చెప్పారు. జర్మన్‌కు చెందిన "ఫెనేస్టా" సంస్థ యూపీవీసీ రంగంలో రారాజుగా వెలుగుతోందని తెలిపారు. నాణ్యతకు పెద్దపీట వేస్తూ ప్రజలకు సుదీర్ఘకాలిక మన్నికతో "ఫెనేస్టా" యూపీవీసీ అల్యూమినియం డోర్లు విండోలు కిటికీలు డబ్ల్యు పివిసి డోర్లు ప్రజలకు అందిస్తున్నట్లు తెలిపారు. కస్టమర్ల అభిరుచులకు తగ్గట్టుగా కస్టమైజ్డ్ విండోలు వివిధ రకాల కలర్ ఛాయిస్‌తో అందిస్తున్నట్లు తెలిపారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో గత తొమ్మిది నెలలుగా దివ్య హోమ్స్ ఆధ్వర్యంలో ప్రజలకు నాణ్యమైన నమ్మకమైన సేవలు అందిస్తున్నామని చెప్పారు. అనంతపురం గుత్తి రోడ్డులోని దివాకర్ బస్సు సెంటర్ ఎదురుగా ఏర్పాటు చేసిన సొంత షోరూంను ప్రముఖ వ్యాపారవేత్త టి.వెంకటేష్ గుప్తా ఆయన సతీమణి టివి.శశి గుప్తా, బి.రవీంద్ర గుప్తా, బి.లక్ష్మి దంపతులు దంపతులు లాంఛనంగా ప్రారంభించారు. ప్రీమియం బ్రాండ్‌గా మరే కంపెనీ ఇవ్వని నాణ్యతను "ఫెనేస్టా" అందిస్తున్నట్లు తెలిపారు. ప్రీమియం బ్రాండ్‌కు సాటిలేని కంపెనీగా కస్టమర్లకు డెలివరీ ఎస్టిమేషన్‌తో పరిమిత కాలంలో ఆర్డర్‌పై అందిస్తున్నట్లు చెప్పారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా పేరన్నిక ఉన్న "ఫెనేస్టా" కంపెనీని ఇండియాలో డీసీఎం శ్రీరామ్ గ్రూపు మార్కెటింగ్ చేస్తున్నట్లు చెప్పారు. కస్టమర్ సౌలభ్యం నిమిత్తం ఆర్డర్ ఇచ్చిన తర్వాత 40 రోజుల్లోపు ఐటమ్స్‌ను అందిస్తున్నామని, ఈ అవకాశాన్ని ఉమ్మడి అనంతపురం జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

బీసీల వెన్ను విరుస్తున్న వైసిపి : వైకుంఠం

అనంతపురం కలెక్టరేట్ : ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలోని వైఎస్ఆర్‌సిపి ప్రభుత్వం బీసీల వెన్ను విరుస్తోందని, ప్రశ్నిస్తే బీసీ నేతల ఆస్తులు విధ్వంశానికి పాల్పడుతూ అరాచకం సష్టిస్తోందని అనంతపురం మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరి ఆరోపించారు. బుధవారం నాడు టిడిపి బీసీ విభాగం ఆధ్వర్యంలో రూపొందించిన బీసీల వెన్ను విరుస్తున్న జగన్ రెడ్డి అనే పుస్తకాలను బిసి నేతలతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో 74 మంది బీసీ నేతల్ని క్రూరంగా జగన్ రెడ్డి ముఠా హతమార్చిందని, 5 వేల మంది బీసీలపై దాడులు అక్రమ కేసులు బనాయించిందన్నారు. రాష్ట్రంలో రూ.75,7600 కోట్లు, బీసీ సబ్ ప్లాన్ నిధులు దారి మళ్లించారన్నారు. టీడీపీ ప్రభుత్వం మాత్రమే బీసీలకు వెన్నుదన్నుగా నిలుస్తుందని, ప్రజలు ఆలోచించాలని, వచ్చే ఎన్నికల్లో టిడిపిని గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో బిసి విభాగం నేతలు దాసరి శ్రీధర్, సిమెంట్ పోలన్న, వన్నూరప్ప, ఆవుల కష్ణయ్య, పోతుల లక్ష్మీనరసింహులు, కుంచెపు వెంకటేష్, బ్యాళ్ళ నాగేంద్ర, మల్లికార్జున, చిరోళ్ల రామాంజనేయులు, సున్నం శ్రీనివాసులు, వడ్డే మురళి, చెరుకు తోట పవన్ తదితరులు పాల్గొన్నారు.



అనంతలో అంబేద్కర్‌కునివాళి అర్పిస్తున్న కలెక్టర్, జెడ్పీ ఛైర్‌పర్సన్ తదితరులు

ఆదర్శప్రాయుడు అంబేద్కర్

వర్ధంతి సందర్భంగా అనంతలో ఘన నివాళి

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్.అంబేద్కర్ భావితరాలు, సమాజానికి ఆదర్శప్రాయుడని అధికారులు, ప్రజాప్రతినిధులు, రాజకీయ, ప్రజా సంఘాల నేతలు అన్నారు. బుధవారం అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమం జిల్లా వ్యాప్తంగా నిర్వహించారు. ఎస్సీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బుధవారం జిల్లా పరిషత్ ఎదుట ఉన్న అంబద్కేర్ విగ్రహం వద్ద వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి, జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ బోయ గిరజమ్మ, అహుడా ఛైర్మన్ మహాలక్ష్మి శ్రీనివాస్, ఆర్‌టిసి రీజనల్ ఛైర్ పర్సన్ మంజుల తదితరులు అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి నిర్వహించారు. అంబేద్కర్ చిత్రపటానికి జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్‌పర్సన్ ఎల్ఎం.ఉమా మోహన్‌రెడ్డి, డిప్యూటీ లైబ్రేరియన్ వి.సుబ్బరత్నమ్మ, మాజీ ఛైర్మన్ ఎల్ఎం.మోహన్‌రెడ్డిలు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.కెవిపిఎస్ ఆధ్వర్యంలో అంబద్కేర్ విగ్రహానికి నేతలు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు జి.వెంకటేష్, నాయకులు జీవరత్నం, రాజా, పుల్లన్న, నగర అధ్యక్షులు అక్కులప్ప, శివ పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. టిడిపి అనంతపురం అర్బన్ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ నగర అధ్యక్షులు సాకే వెంకటేష్, నగర ప్రధాన కార్యదర్శి చిర్రోళ్ల రామాంజనేయులు, నగర ఉపాధ్యక్షులు చంద్రశేఖర్, టిడిపి నగర అధ్యక్షులు మారుతి కుమార్ గౌడ్, ఎస్సీ సెల్ నాయకులు శ్రీకాంత్, వన్నూరప్ప తదితరులు పాల్గొన్నారు. మాల మహానాడు ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి నాయకులు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దళిత రత్న ఎం.ఓబులేసు, నాయకులు గడ్డం ముత్యాలప్ప, సురేష్, తిమ్మరాజు, శివలింగమూర్తి, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు. రిజర్వేషన్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆర్ఈఎఫ్ జిల్లా అధ్యక్షులు నారాయణనాయక్, రాష్ట్ర అధ్యక్షులు నాగభూషణం, ప్రధాన కార్యదర్శి జి.శ్రీనివాసులు పాల్గొన్నారు.

జెఎన్‌టియు విద్యార్థులకు ఉద్యోగాలు

అనంతపురం : జెఎన్‌టియు కళాశాలలోని కెమికల్ ఇంజినీరింగ్ విభాగానికి చెందిన 9 మంది విద్యార్థులు డెక్కన్ ఫైన్ కెమికల్స్(ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్, హైదరాబాద్ కంపెనీకి ఎంపికయ్యారని ఉపకులపతి ఆచార్య జి.రంగజనార్ధన తెలిపారు. జెఎన్‌టియులో బుధవారం విసి మాట్లాడుతూ విద్యార్థులు రాబోయే కాలంలో మరిన్ని అవకాశాలను అందిపుచ్చు కోవాలన్నారు. లోకేష్, సాయి, దీక్షితరెడ్డి, ఎం.మాధురి, ఎ.జయంత్‌కుమార్‌రెడ్డి, ఆర్.మీనాక్షి, వై.లక్ష్మిప్రసాద్, జె.అరుణ్‌కుమార్, ఎన్.త్రివసనన్న ఎంపికయ్యారని ప్రిన్సిపల్ ఆచార్య ఎస్‌వి.సత్యనారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ఆచార్య బి.ఈశ్వర్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ ఆచార్య ఇ.అరుణకాంతి, కెమికల్ విభాగధిపతి ఆచార్య బి.దిలీప్‌కుమార్, ఆచార్య టి.బాలనరసయ్య, ప్లేస్‌మెంట్ ఆఫీసర్ ఆచార్య ఎపి.శివకుమార్, డెక్కన్ ఫైన్ కెమికల్స్ ప్రతినిధులు వి.శ్రీనివాసరావు, నవీన్, రఘు పాల్గొన్నారు.

జగన్ పాలనలో దళితులపై దాడులు

'దళిత శంఖారావం'లో మాజీ మంత్రి కాలవ

ప్రజాశక్తి-రాయదుర్గం

వైసిపి పాలనలో దళితులపై దాడులు పెరిగిపోయాయని టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు ఆరోపించారు. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా బుధవారం ఆయన రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఎంఎస్.రాజుతో కలిసి పట్టణంలోని మొలకల్మూరు రోడ్డులో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం స్థానిక సీతారామాంజనేయ కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన 'దళిత శంఖారావం' కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి అంబేద్కర్ చేసిన కృషి అనిర్వచనీయమని కాలవ కొనియాడారు. కరోనా సమయంలో అనస్థీషియా డాక్టర్ సుధాకర్‌ను వైసిపి ప్రభుత్వం పొట్టనపెట్టుకుందన్నారు. చంద్రబాబు ప్రవేశపెట్టిన అంబేద్కర్ విద్య ద్వారా 6 వేల మంది ఉన్నత విద్య నభ్యసించగా జగన్‌రెడ్డి అధికారమదంతో ఆ పేరు మార్చారని మండిపడ్డారు. తాము అనేక దళితులకు భూములు కేటాయించామని, వాహన కొనుగోలు, స్వయం ఉపాధి పథకాలు అమలు చేయగా ఈ ప్రభుత్వం మంగళం పాడిందని దుయ్యబట్టారు. ఎమ్మెల్యే కాపు నాలుగున్నరేళ్లలో ఎంతమంది దళితులకు రాయితీ రుణాలు, వాహనాలు, భూములు ఇచ్చారో చెప్పాలని ప్రశ్నించారు. కార్యక్రమంలో సర్పంచి వన్నూరు స్వామి, టిడిపి పట్టణ అధ్యక్షుడు పసుపులేటి నాగరాజు, మండల కన్వీనర్ హనుమంతు, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి ఆనంద్, వెంకటేశులు, మల్లి, ఆనంద్, సిద్ధప్ప, మల్లేష్, అంజి, చిన్నిక్రిష్ణ, రవిచంద్ర, రంగనాథ్, మద్దానప్ప, శివరాజ్, తదితరులు పాల్గొన్నారు.


అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కాలవ, రాజు

క్లాప్ ఆటో డ్రైవర్లకు వేతనాలు చెల్లించాలని ధర్నా

ప్రజాశక్తి-అనంతపురం కార్పొరేషన్

ఇంటింటి చెత్త సేకరణ చేసే క్లాప్ ఆటో డ్రైవర్లకు బకాయి వేతనాలు తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేస్తూ బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయ ఆవరణలో మున్సిపల్ ఉద్యోగ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. సిఐటియు నాయకులు వెంకటనారాయణ, ఆర్‌వి.నాయుడు, రామిరెడ్డి మాట్లాడుతూ క్లాప్ డ్రైవర్లకు 6 నెలలుగా వేతనాలు అందలేదని పలుమార్లు కమిషనర్, మేయర్ దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేదన్నారు. రెడ్డి ఏజెన్సీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్లాప్ ఆటోలకు మున్సిపాలిటీ రూ. 80 లక్షలు చెల్లించినా వేతనాలు ఇవ్వకపోవడం అన్యాయమన్నారు. ఇకనైనా ఏజెన్సీ నిర్వాహకులను పిలిపించి క్లాప్ ఆటో డ్రైవర్లకు పెండింగ్ వేతనాలు ఇప్పించాలని, లేదంటే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ధర్నాలో సిపిఎం పట్టణ కార్యదర్శులు రామిరెడ్డి, ఆర్‌వి.నాయుడు, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు ఎర్రిస్వామి శీన, వెంకటనారాయణ, సిపిఎం నాయకులు ప్రకాష్, మున్సిపల్ సిఐటియు ఉపాధ్యక్షులు లక్ష్మీనారాయణ, నగర అధ్యక్షులు బండారు ఎర్రిస్వామి, నగర కార్యదర్శి సాకే తిరుమలేశు, శశిచంద్రకుమార్, శ్రీనివాసమూర్తి, రాఘవ, నాగేంద్ర, జయరాం, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.


కార్యాలయం ముందు బైఠాయించిన క్లాప్ ఆటో డ్రైవర్లు

దేశసేవలో యువత భాగస్వాములవ్వాలి

ప్రజాశక్తి-అనంతపురం

యువత దేశసేవలో భాగస్వాములు కావాలని జిల్లా సైనిక సంక్షేమ శాఖ అధికారి జె.శ్రీనివా సులు సూచించారు. నగరంలోని నెహ్రూ యువ కేంద్రం మీటింగ్ హాలులో బుధవారం సాయుధ దళాల పతాక దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా జె.శ్రీనివాసులుతో పాటు నెహ్రూ యువ కేంద్రం ప్రోగ్రాం ఇన్‌ఛార్జి జి.శ్రీనివాసులు, ఐక్యరాజ్య సమితి అవార్డు గ్రహీత బిసాటి భరత్, రాష్ట్రపతి అవార్డు గ్రహీత బిసాటి జీవన్‌కుమార్, సైనిక సంక్షేమ శాఖ సీనియర్ అసిస్టెంట్ సి.గిరిప్రసాద్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎం.విష్ణుప్రియ, ప్రగతి పథం యూత్ అసోసియేషన్ అధ్యక్షులు కె.జయమారుతి పాల్గొన్నారు. వారు తొలుత డా.అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. జె.శ్రీనివాసులు మాట్లాడుతూ అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ వారి కుటుంబాలకు తమ వంతుగా విరాళాలు అందించాలని కోరారు. విరాళాల సేకరణలో భాగంగా యువతకు హుండీలు అందజేశారు. అనంతరం అతిథులను సత్కరించారు. గతేడాది ఉత్తమంగా విరాళాలు సేకరించిన యువతకు అతిథులు ప్రశంసా పత్రాలు ప్రదానం చేశారు. కార్యక్రమంలో ప్రగతి పథం యూత్ అసోసియేషన్ కార్యదర్శి వై.పవన్, ఎస్ఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ కార్యదర్శి నందిత, సభ్యులు రాజ, నవీన్, సైనిక సంక్షేమ శాఖ సిబ్బంది, యువతీ, యువకులు పాల్గొన్నారు.


యువతకు హుండీలు అందజేసిన అధికారులు

భూహక్కుల యాజమాన్య చట్టాన్ని రద్దు చేయాలి : జనసేన

ప్రజాశక్తి-అనంతపురం

భూహక్కుల యాజమాన్య చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలని జనసేనపార్టీ నాయకులు డిమాండ్ చేశారు. నగరంలోని ఎన్జీవో కార్యాలయంలో బుధవారం జిల్లా కోర్టు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ విశ్వనాథరెడ్డి అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. జనసేన నగర అధ్యక్షులు పొదిలి బాబురావు, జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు మురళీకృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు జయరాంరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కుమ్మర నాగేంద్ర మాట్లాడుతూ న్యాయ నిపుణులు, మేధావులతో చర్చలు జరపకుండా రాష్ట్ర ప్రభుత్వం భూహక్కుల యాజమాన్య చట్టాన్ని అమలులోకి తీసుకురావడం తగదన్నారు. ఈ చట్టం వల్ల ప్రజలు తమ ఆస్తి హక్కులను పరిరక్షించుకునేందుకు అనేక ఆర్థిక ఇబ్బందులకు గురికావాల్సి వస్తుందన్నారు. ప్రధానంగా వ్యక్తిగత ఆస్తులపై రాజకీయ జోక్యం పెరిగే ప్రమాదం ఉందన్నారు. రాజ్యాంగ సహజ న్యాయ సూత్రానికి విరుద్ధంగా అమలు చేసిన ఈ చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని, లేనిచో ప్రజల పక్షాన పోరాటానికి జనసేన పార్టీ ముందుంటుందని హెచ్చరించారు. సమావేశంలో సీనియర్ న్యాయవాదులు, వివిధ రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.


సమావేశంలో పాల్గొన్న జనసేనపార్టీ నాయకులు

9న వైసిపి బస్సుయాత్ర : ఎమ్మెల్యే వైవిఆర్

ప్రజాశక్తి-గుత్తి

ఈ నెల 9వ తేదీ గుంతకల్లులో పట్టణంలో చేపట్టనున్న వైసిపి 'సామాజిక సాధికార బస్సుయాత్ర'ను జయప్రదం చేయాలని ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి, వైసిపి జిల్లా అధ్యక్షులు పైలా నర్సింహయ్య పిలుపునిచ్చారు. పట్టణంలోని మార్కెట్ యార్డులో బుధవారం నిర్వహించిన కార్యకర్తల ప్రత్యేక సమావేశానికి వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. సమావేశంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ డి.వన్నూరుబి, ఎంపిపి జి.విశాలాక్షి, వైస్ ఛైర్‌పర్సన్ బి.వరలక్ష్మి, నాయకులు బి.శ్రీనివాసరెడ్డి, డి.హుస్సేన్‌పీరా, జి.గోవర్ధన్‌రెడ్డి, కె.మధుసూదన్‌రెడ్డి, బి.రాజకుమార్‌రెడ్డి, బేడల వెంకటరాముడు, గురు ప్రసాద్‌యాదవ్, పాల్గొన్నారు.


పామిడి : పట్టణ పరిధిలోని గుప్తా కాలనీ వైసిపి కార్యాలయంలో వైసిపి పట్టణ, మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే వై.వెంకట్రా మిరెడ్డి హాజరై మాట్లాడుతూ నియోజకవర్గంలో జరగనున్న యాత్రను విజయవంతం చేయాలని సూచించారు. సమావేశంలో జానకిరామ్‌రెడ్డి, పెమ్మక చెన్నకేశవ రెడ్డి, ఎంపిపి మురళీమోహన్ రెడ్డి, జడ్పిటిసి శోభ మధుసూదన్‌రెడ్డి, రజాక్ పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వెంకటరామిరెడ్డి

రైతులను ఆదుకోవాలి

ప్రజాశక్తి-కుందుర్పి

మండల పరిధిలోని జంబుగుంపుల పంచాయతీలో అర్హులైన రైతులందరికీ పంట నష్ట పరిహారం అందజేయాలని ఎంపిపి కమలా నాగరాజు, సర్పంచి గంగాధర్ కోరారు. స్థానిక ఆర్‌బికెలో బుధవారం 'జగనన్నకు చెబుదాం' కార్యక్రమం నిర్వహించారు. వారు మాట్లాడుతూ మండలంలో 400 మందికి గానూ 180 మంది రైతులకు పంట నష్ట పరిహారం రాలేదని, ఇంకా ఎంతమంది ఉన్నారో అర్థం కావడంలేదన్నారు. ఇందులో 2007 అర్జీలు అందగా అత్యధికంగా రెవెన్యూకి సంబంధించిన అర్జీలే వచ్చాయని ఇన్‌ఛార్జి ఆర్‌డిఓ వరప్రసాద్ తెలిపారు. కాగా జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ రాకపోవడంతో రైతుల నిరాశగా వెనుదిరిగారు. కార్యక్రమంలో హెచ్ఎన్ఎస్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుధారాణి, డిఆర్‌డిఎ పిడి నరసింహారెడ్డి, డిపిఓ ప్రభాకర్, తహశీల్దార్ విజయకుమార్, ఎంపిడిఓ లక్ష్మీనరసింహ, సిఐ నాగరాజ్, సర్పంచి మారుతీశ్వరి రామ్మూర్తి, జడ్పిటిసి రాధాస్వామి, సచివాలయ మండల కన్వీనర్ ఇ.రాము, వైసిపి మండల కన్వీనర్ సత్యనారాయణ శాస్త్రి,సర్పంచులు, ఎంపిటిసిలు, ప్రజలు పాల్గొన్నారు.


వినతి పత్రం ఇస్తున్న ఎంపిపి కమలా నాగరాజు, సర్పంచి గంగాధర్


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి

వైసిపి బస్సుయాత్ర విజయవంతం : ప్రభుత్వ విప్

ప్రజాశక్తి-రాయదుర్గం

వైసిపి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'సామాజిక సాధికార యాత్ర' రాయదుర్గంలో విజయవంతమైం దని రాష్ట్ర ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి తెలిపారు. పట్టణంలోని రోడ్లు భవనాల శాఖ అతిథి గృహంలో బుధవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బస్సు యాత్రకు ప్రజల నుంచి అనూహ్య స్పందన లభించిందన్నారు. వైసిపి ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీలు, మైనారిటీల అభ్యున్నతికి పాటుపడుతోం దన్నారు. ఆయనతో పాటు నాయకులు మాధవరెడ్డి, శివప్ప, ఉపేంద్రారెడ్డి, ఎన్‌టి. సిద్ధప్ప, బిటిపి గోవిందు, శ్రీనివాస్‌యాదవ్ , వలిబాషా, శ్రీనివాసులు ఉన్నారు.

పంట నమోదు చేసుకోండి : ఎఒ

ప్రజాశక్తి-పుట్లూరు

మండలంలో రబీ-2023లో సాగు చేసిన పంటలను ఈ-క్రాప్ ద్వారా పంట నమోదు చేసుకోవాలని ఎఒ కాత్యాయని రైతులకు సూచించారు. స్థానిక వ్యవసాయాధికారి కార్యాలయంలో బుధవారం ఆమె మాట్లాడుతూ పొలం పాస్‌బుక్కు, ఆధార్‌కార్డు పత్రాలతో సంబంధిత గ్రామ వ్యవసాయ, ఉద్యాన అసిస్టెంట్‌ను సంప్రదించి రబీ పంట నమోదు చేసుకోవాలన్నారు. 2023-24 రబీలో సాగు చేసిన ప్రతి ఎకరాలో ప్రతి పంట తప్పనిసరిగా ఈ-క్రాప్‌లో నమోదు చేయాలని మండలంలోని అన్ని గ్రామ వ్యవసాయ, ఉద్యాన విస్తరణ అధికారులను ఆదేశించారు. మరిన్ని వివరాలకు మండల వ్యవసాయ కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

గూగూడులో వేలం ద్వారా రూ. 3 లక్షల ఆదాయం

నార్పల : మండల పరిధిలోని గూగూడు కుళ్లాయిస్వామి ఆలయంలో స్వామి వారికి భక్తులు సమర్పించిన చక్కెర, తలనీలాలను బుధవారం బహిరంగ వేలం వేశారు. చక్కెర ద్వారా రూ. 2,08,576, తలనీలాల ద్వారా రూ. 1,08,150 ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణ అధికారి శోభ తెలిపారు. వేలం పాటలో సర్పంచి రమణకుమారి శివయ్య, మాజీ ధర్మకర్త గోపాల్, ఆలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు

ఎంపిపికి సన్మానం

ప్రజాశక్తి-ఉరవకొండ

నూతన ఎంపిపిగా ఎన్నికైన వెలుగొండ నరసింహులును బుధవారం స్థానిక ఎంపిపి కార్యాలయంలో దేవాంగ సంక్షేమ సంఘం నాయకులు శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. మండలాన్ని అభివృద్ధి పథంలో నడపాలని వారు ఆకాంక్షించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు చెంగల మహేష్, మిడతల విశ్వనాథ్, సాదు వెంకటస్వామి, నిమ్మల వెంకట రమణ, రెడ్డి ఆంజనేయులు, ఎంసి.నాగభూ షణం కొత్త మురళీకృష్ణ, కటికం మల్లేష్, చంద్రశేఖర్, పోసా రామాంజనేయులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయం లాభదాయకం

ప్రజాశక్తి-తాడిపత్రి రూరల్

ప్రకృతి వ్యవసాయం లాభదాయకమని తాడిపత్రి డివిజన్ 5 మండలాల ఎపిఎంలు తెలిపారు. మండల పరిధిలోని యర్రగుంటపల్లి గ్రామంలో బుధవారం వారు ప్రకృతి వ్యవసాయ క్షేత్రాన్ని పరిశీలించారు. రైతులు రవీంద్ర, భానుమతి, సత్యనారాయణ సాగు చేసిన ఎ-గ్రేడ్ మోడల్, ఎటిఎం మోడల్, ఓన్లీ మోడల్ పంటలను పరిశీలించారు. అక్కడే ఘనజీవామృతం, ద్రవ జీవామృతం, బీజామృతం తయారీ విధానాన్ని కూడా అడిగి తెలుసుకున్నారు. ఈ కషాయాలతో మంచి ఆదాయం వచ్చిందని రైతులు వివరించారు. కార్యక్రమంలో ఎపిఎలు సునీత, వెంకటరామిరెడ్డి, రాజు, రాజశేఖర్, ముత్యాలప్ప, రైతులు రావివెంకటాంపల్లి రెడ్డి రమేష్ , ఎర్రగుంటపల్లి గ్రామ రైతులు పాల్గొన్నారు.

పప్పుశనగ పంట పరిశీలన

ప్రజాశక్తి -బెలుగుప్ప

మండల పరిధిలోని దుద్దేకుంట గ్రామం రైతు భరోసా కేంద్రాన్ని బుధవారం ఎఒ పృథ్వీసాగర్ సందర్శించి రికార్డులను పరిశీలించారు. పప్పుశెనగ పంట నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించాలని సూచించారు. అనంతరం ఎంపిపి పెద్దన్నతో కలిసి పప్పుశెనగ పంట పొలాలను సందర్శించి ఈ క్రాప్ ద్వారా నమోదు చేశారు. పప్పుశెనగ పంటలో పొగాకు లద్దె పురుగు, శనగపచ్చ పురుగు, ఎండు తెగులును గమనించి వాటి నివారణకు మందులను సూచించారు. ఆయన వెంట వ్యవసాయ శాఖ సిబ్బంది అర్చన, హనుమంతరాయుడు ఉన్నారు.

అయ్యప్ప గ్రామోత్సవానికి 'దండు' విరాళం

ప్రజాశక్తి-శింగనమల

అయ్యప్పస్వామి మాలధారులు శింగనమలలో నిర్వహిస్తున్న గ్రామోత్సవానికి బుధవారం తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు రూ. 10వేలు విరాళం అందజేశారు. ఆయన మాట్లాడుతూ కార్యక్రమంలో దాసరి గంగాధర్, కుళ్లాయప్ప, ఆదినారాయణ, కాయల సురేష్‌యాదవ్, పోతులయ్య, అయ్యప్ప మాలధారులు రాజబాబు, గంటా నారాయణ స్వామి, కాయల బాలక్రిష్ణ, మహేష్ యాదవ్, కె.గురు, తదితరులు పాల్గొన్నారు


విరాళం అందజేస్తున్న దండు శ్రీనివాసులు

అంబేద్కర్ విగ్రహానికి అంగన్వాడీల వినతి

ప్రజాశక్తి-కళ్యాణదుర్గం

అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 8వ తేదీ తలపెట్టిన నిరవధిక సమ్మె డిమాండ్ల వినతిపత్రాన్ని బుధవారం పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి అందచేశారు. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా సిఐటియు నాయకులు అచ్యుత్ ఆధ్వర్యంలో విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ అంగన్వాడీల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించకపోవడంతోనే సమ్మె చేయాలని నిర్ణయించామన్నారు. సమ్మెకు మేధావులు, విద్యావంతులు మద్దతు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ నాయకురాళ్లు పాతక్క, తులసి, లక్ష్మి, భారతమ్మ, పద్మ, నాగవేణి, మల్లీశ్వరి, లిలిత, కౌసర్ తదితరులు పాల్గొన్నారు.

పెద్దవడుగూరు : సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అంగన్వాడీలు ఈ నెల 8వ తేదీ నుంచి సమ్మెబాట పట్టనున్నందున బుధవారం అంగన్వాడీ కార్యకర్తలు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి సమ్మె నోటీసు అందజేశారు. రాష్ట్ర అంగన్వాడీ కార్యకర్తల యూనియన్ పిలుపు మేరకు ఇక్కడి కార్యకర్తలు సమ్మెబాట పట్టేందుకు సన్నద్ధమైనట్లు వారు తెలిపారు.


అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేస్తున్న అంగన్వాడీలు

పోరాట యోధుడు కామ్రేడ్ ఆదినారాయణరెడ్డి

ప్రజాశక్తి-తాడిపత్రి

కామ్రేడ్ ఆదినారాయణరెడ్డి గొప్ప పోరాటయోధుడని, నేషనల్ టెక్స్‌టైల్ నాయకునిగా ఆయన పోరాటం స్ఫూర్తిదాయకమని సిపిఎం నాయకులు జగన్‌మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. కామ్రేడ్ ఆదినారా యణరెడ్డి వర్ధంతి సందర్భంగా బుధవారం స్థానిక సిపిఎం కార్యాలయంలో సిఐటియు, అంగన్వాడీ యూనియన్ నాయకులు, సభ్యులు ఆది చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జగన్ మాట్లాడుతూ జిల్లాలో అంగనవాడీ వర్కర్స్ యూనియన్ ఏర్పాటుకు ఎనలేని కృషి చేశారన్నారు. కాటన్ మిల్ లాకౌట్ సమయంలో దీక్ష చేపట్టి 48 గంటల్లో లాకౌట్‌ను రద్దు చేయించారని కొనియాడారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు అంజి, అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ నాయకులు నాగేశ్వరమ్మ, జ్యోతిలత, తదితరులు పాల్గొన్నారు.


కామ్రేడ్ ఆదినారాయణరెడ్డి చిత్రపటం వద్ద నివాళు లర్పిస్తున్న సిపిఎం నాయకులు, అంగన్వాడీలు

పార్టీలకు అతీతంగా సంక్షేమ ఫలాలు

ప్రజాశక్తి-ఉరవకొండ

పార్టీలకు అతీతంగా అర్హులందరికీ సిఎం జగన్ సంక్షేమ పథకాలు అందించారని విడపనకల్లు ఎంపిపి కణం పుష్పవతి భీమ్‌రెడ్డి, జడ్పిటిసి హనుమంతు పేర్కొన్నారు. మండల పరిధిలోని వేల్పుమడుగు సచివాలయంలో బుధవారం 'వై ఎపి నీడ్స్ జగన్' కార్యక్రమం నిర్వహించారు. ముందుగా లబ్ధిదారుల వివరాలు తెలిపే బోర్డును ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఇఒపిఆర్‌డి సత్యబాబు, పంచాయతీ కార్యదర్శి లలితమ్మ, నాయకులు కరణం భీమిరెడ్డి, సుంకన్న, మల్లారెడ్డి, అశోక్, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.



ఎయిడ్స్‌పై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

విద్యార్థులకు ఎయిడ్స్‌పై అవగాహన

ప్రజాశక్తి-రాయదుర్గం

ఎయిడ్స్ వారోత్సవాల సందర్భంగా బుధవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మాస్ ఎడ్యుకేషన్ అండ్ ఆర్గనైజేషన్ సొసైటీ, ప్రభుత్వాసుపత్రి ఐసిటిసి విభాగం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రిన్సిపల్ వీరేష్ విద్యార్థులకు హెచ్ఐవి, ఎయిడ్స్‌పై అవగాహన కల్పించా రు. సొసైటీ ప్రాజెక్ట్ మేనేజర్ అశోక్, ఐసిటిసి కౌన్సిలర్ కృష్ణమూర్తి హెచ్ఐవి పరీక్షలు ఎక్కడ నిర్వహి స్తారు, వ్యాధిగ్రస్తులకు ఎఆర్‌టి మందులు ఎక్కడ లభిస్తాయో వివరించారు. కార్యక్రమంలో అధ్యాపకు లు శ్రీనివాసులు, నాగరాజు, నరసింహులు, జాతీయ సేవా పథకం ప్రోగ్రాం ఆఫీసర్ ఎర్రన్న, సొసైటీ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉరవకొండ : స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్క్ స్కీం సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఎయిడ్స్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. స్కీం డిఆర్పి రమేష్‌యాదవ్ హెచ్ఐవి సంక్రమణ, జాగ్రత్తలు, మందులు, నివారణ మార్గాల గురించి వివరించారు. సెరికల్చర్ లెక్చరర్ కెవి.ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ హెచ్ఐవిపై యువత అవగాహన కలిగి ఉండాలన్నారు. ఎన్ఎస్ఎస్ లెక్చరర్ ఖాన్ మాట్లాడుతూ జీవితంలో క్రమశిక్షణ చాలా అవసరమని, అప్పుడే జీవితం సురక్షితంగా ఉంటుందన్నారు. సూపర్‌వైజర్ పెద్దన్న టిబిపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో లింక్ వర్కర్స్ నాగరాజు, నాగేంద్ర పాల్గొన్నారు.

పెద్దమ్మ గుడికి విరాళం

శింగనమల : మండల పరిధిలోని తరిమెల గ్రామంలో ఉండే కంచిరెడ్డి ఫౌండేషన్ వ్యవస్థాపకులు కంచిరెడ్డి కరుణాకర్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా బుధవారం ఆయన నిదనవాడ గ్రామంలో పెద్దమ్మ ఆలయ గోపురం నిర్మాణానికి కంచిరెడ్డి ఫౌండేషన్ ద్వారా రూ. 50 వేలు అందజేశారు. కార్యక్రమంలో కంచిరెడ్డి కృష్ణారెడ్డి, కంచిరెడ్డి కోటేశ్వర్‌రెడ్డి, ఎస్.అమర్‌నాథ్‌రెడ్డి, జి.అమర్‌నాథ్‌రెడ్డి, సి.రవీంద్రనాథ్‌రెడ్డి, సి.అప్పిరెడ్డి, అరుణ్ ప్రతాప్‌రెడ్డి, ఎంపిటిసి రామాంజనేయులు పాల్గొన్నారు.

'సీమ' స్థితిగతులపై చిత్రలేఖన పోటీలు

అనంతపురం : సామాజిక ఉద్యమకారులు తిమ్మాపురం బాలకృష్ణారెడ్డి స్మారకార్థం రాయలసీమ ప్రాంత జీవన స్థితిగతులు, సంస్కృతి, ప్రకృతి, సమకాలీన సమస్యలపై చిత్రలేఖన పోటీలు నిర్వహిస్తు న్నామని రాయలసీమ సాంస్కృతిక వేదిక కన్వీనర్ డా. అప్పిరెడ్డి హరినాథ్‌రెడ్డి బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. విజేతలకు రూ. 10 వేలు బహుమతి అందిస్తామన్నారు. జనవరి 31వ తేదీ లోపు 99625 44299 వాట్సప్‌కు చిత్రాలు పంపా లన్నారు. మరిన్ని వివరాలకు 99639 17187 సంప్రదించాలన్నారు.

రైతుల నుంచి దరఖాస్తుల ఆహ్వానం

శింగనమల : బోరుబావుల కింద 1 హెచ్‌పి మోటార్ కోసం రూ. 1,150 రైతుల ఖాతాలో జమ చేస్తామని శింగనమల, గార్లదిన్నె మండలాల రైతులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని విద్యుత్ ఎఇ విజయ్ కుమార్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు.

15 లోపు ఇళ్ల నిర్మాణాలు చేపట్టాలి

ఉరవకొండ : విడపనకల్లు మండలంలో జగనన్న కాలనీలో ఇళ్ల నిర్మాణాలు చేపట్టిన వారు ఈ నెల 15వ తేదీ లోపు చేపట్టాలని, లేనిపక్షంలో లబ్ధిదారులను అనర్హులుగా ప్రకటిస్తామని స్పెషల్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు తెలిపారు. విడపనకల్లులో బుధవారం ఆయన గృహ నిర్మాణ శాఖ సిబ్బంది, లబ్ధిదారులతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో హౌసింగ్ డిఇ హనుమప్ప, ఎఇ గోపిచంద్‌నాయక్ పాల్గొన్నారు.

జెఎన్‌టియు ఫార్మా-డి ఫలితాలు విడుదల

అనంతపురం : అనంతపురం జెఎన్‌టియు పరిధిలో నిర్వహించిన ఫార్మా-డి ప్రథమ సంవత్సరం (ఆర్-17) రెగ్యులర్, సప్లిమెంటరీ ఫలితాలు, ఆర్-14 సప్లిమెంటరీ, పిబి ప్రథమ సంవత్సరం (ఆర్-17) రెగ్యులర్, సప్లిమెంటరీ పరీక్షా ఫలితాలను విడుదల చేసినట్లు డైరెక్టర్ ఆఫ్ ఎవాల్యుయేషన్ ఆచార్య ఇ.కేశవరెడ్డి, కంట్రోలర్ ఆఫ్ ఎక్జామినేషన్ ఆచార్య బి.చంద్రమోహన్‌రెడ్డి బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఫలితాల కోసం JNTUA వెబ్ సైట్ http://jntuaresults.ac.in ను సంప్రదించాలని తెలిపారు.

నేరాలు ఘోరాలు

మామను హతమార్చిన అల్లుడు

తాడిపత్రి రూరల్ : మామపై అల్లుడు వేట కొడవలితో దాడి చేసి హత్య చేసిన సంఘటన మండల పరిధిలోని కోమలి గ్రామంలో బుధవారం రాత్రి చోటుచేసుకుంది. స్థానికుల వివరాల మేరకు.. కోమలి గ్రామానికి చెందిన వీరరాఘవరెడ్డి సుంకిరెడ్డి(55) కుమార్తెను కొంతకాల క్రితం వివాహం చేసుకున్నాడు. సుంకిరెడ్డికి, వీర రాఘవరెడ్డికి మధ్య ఆర్థిక సమస్యలు తలెత్తడంతో బుధవారం వీరరాఘవరెడ్డి మామతో గొడవ పెట్టుకుని వేటకొడవలితో దాడి చేశాడు. దాడిలో తీవ్రంగా గాయపడిన సుంకిరెడ్డిని గ్రామస్తులు తాడిపత్రి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు రూరల్ పోలీసులు తెలిపారు.

ఖాతాలో నగదు ఖాళీ

అనంతపురం క్రైం : అనంతపురం నగరం సమీపంలోని రుద్రంపేటకు చెందిన బోయ వన్నూరమ్మ ఖాతా నుంచి ఆమె తెలియకుండానే నగదు మాయమైంది. ఇందుకు సంబంధించి బాధితురాలు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి... వన్నూరమ్మకు మారుతీనగర్ ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకులో ఖాతా ఉంది. ఆమె ఖాతాలో ఎంత నగదు ఉందో చూసుకోవాలని బుధవారం ఉదయం బ్యాంకుకు వెళ్లింది. గత 3వ తేదీన రూ.10 వేలు, 5వ తేదీన రూ.10 వేలు విత్‌డ్రా చేసినట్లు బ్యాంకు సిబ్బంది తెలిపారు. తాను ఎలాంటి నగదూ విత్‌డ్రా చేయలేదని ఆమె బ్యాంకు సిబ్బందికి తెలియజేసింది. వేలిముద్రలు వేసి డబ్బు తీసుకున్నట్లు చెప్పారు. దీంతో ఆమె ఒక్కసారిగా ఆందోళనకు గురైంది. ఈ విషయాన్ని సైబర్ క్రైమ్ పోలీసులను కలిసి ఫిర్యాదు చేసింది. కాయాకష్టం చేసుకుని జీవనం సాగించే తనకు న్యాయం చేయాలని ఆమె విజ్ఞప్తి చేసింది.

విఆర్ఎ మృతికి సంతాపం

పెద్దవడుగూరు : పెద్దవడుగూరుకు చెందిన విఆర్ఎ వెంకటాచలపతి (49) మంగళవారం రాత్రి గుండెపోటుతో మృతిచెందాడు. విషయం తెలుసుకున్న తహశీల్దార్ నాగభూషణ, ఆర్ఐ శ్రీనివాసులు, విఆర్ఒల సంఘం నాయకులు రామేశ్వరరెడ్డి, అంజి, సుదర్శన్‌రెడ్డి, రాజేష్, కళ్లాయిస్వామి, అనిల్, సుంకన్న, విఆర్ఎల సంఘం నాయకులు రామన్న, నారాయణస్వామి, సుబ్రహ్మణ్యం, ఓబులేసు, తదిత రులు బుధవారం ఆయన ఇంటికి వెళ్లి మృతదేహానికి పూలమాల వేసి సంతాపం తెలిపారు. అంత్యక్రియల నిమిత్తం ప్రభుత్వం తరపున రూ. 10వేలను అతడి భార్య నారమ్మకు అందజేశారు. విఆర్ఎల సంఘం తరపున రూ. 2వేలు సంఘం నాయకులు అందజేశారు.

నేరాన్ని అ'దృశ్యం' చేయాలనుకుని..!

యువకుని హత్యకేసును ఛేదించిన పోలీసులు

అప్పులు తీర్చలేక మిత్రుడే అంతమొందించాడు..

ప్రజాశక్తి -అనంతపురం క్రైం

ఇద్దరూ కలిసి చేసిన వ్యాపారంలో నష్టాలు వచ్చాయి. ఇందులో ఒకరిది తప్పంటే ఒకరిది తప్పంటూ నిందించుకున్నారు. ఈ క్రమంలో ఒకరు మరొకరిని తప్పిస్తే అప్పులు చెల్లించాల్సిన అవసరం ఉండదని పథకం రచించాడు. అనుకున్న విధంగానే మిత్రున్ని హత్య చేశాడు. ఇది బయటకు తెలియనివ్వకుండా దృశ్యం సినిమాను తలపించే విధంగా కథను అల్లాడు. అయితే పోలీసులు తీగలాగడంతో డొంక కదిలింది. హత్య చేసింది మిత్రుడే అని గుర్తించి అతన్ని కటకటాల వెనక్కి పంపారు. నాలుగు రోజుల క్రితం అనంతపురంలో తీవ్ర సంచలనం రేపిన యువకుని మిస్సింగ్, హత్య కేసును అనంతపురం వన్‌టౌన్ పోలీసులు ఛేధించారు. ఇందుకు సంబంధించి ప్రధాన నిందితుడితో పాటు అతనికి సహకరించిన 11 మందిని అరెస్టు చేసి కటకటాల వెనక్కి పంపారు. ఇందుకు సంబంధించిన వివరాలను బుధవారం ఉదయం పోలీసు కాన్ఫిరెన్స్‌హాల్లో ఎస్పీ అన్బురాజన్ విలేకరులకు వెల్లడించారు.

గత నెల 27వ తేదీన అనంతపురం నగరం మున్నానగర్‌కు చెందిన మహమ్మద్ ఆలీ బెంగళూరుకు వెళ్లి తిరిగి ఇంటికి రాలేదని అతని తండ్రి వన్‌టౌన్ పోలీసులకు ఈనెల 1వ తేదీన ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసిన పోలీసులు డీఎస్పీ జి.ప్రసాదరెడ్డి పర్యవేక్షణలో సిఐ వి.రెడ్డెప్ప, ఎస్ఐలు సుధాకర్ యాదవ్, వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఎఎస్ఐ నాగేశ్వరరెడ్డి, హెడ్ కానిస్టేబుళు భాస్కర్, ఫరూక్, అశ్వర్థ, కానిస్టేబుళ్లు మహమ్మద్, ఆసిఫ్, దాసు, మురళీ, మోహన్ అమీర్‌లు బృందంగా ఏర్పడి దర్యాప్తు చేపట్టారు. ఇందులో అనుమానితునిగా ఉన్న మహమ్మద్ ఆలీ స్నేహితుడు మహమ్మద్ రఫీక్‌ను అనంతపురం వినాయకనగర్‌లోని సిద్ధిక్ ఫర్నీచర్ దుకాణం వద్ద అరెస్టు చేసి, అతన్ని విచారించారు. తొలుత నేరంతో తనకేమీ సంబంధం లేదన్నట్లు వ్యవహరించినా పోలీసులు తమదైనశైలిలో విచారించడంతో అసలు వాస్తవాలు మొత్తం బయటకు వచ్చాయి. ధర్మవరం ప్రాంతానికి చెందిన సుపారీ గ్యాంగ్‌తో కలసి మహమ్మద్ అలీని చంపి కాల్చేసినట్లు చెప్పాడు. ఈ మేరకు ప్రధాన నిందితుడు షేక్ మహమ్మద్ రఫీ, షేక్ కరిష్మా, షేక్ గౌసియా, షేక్ సిద్ధిక్ అలీ, గుజ్జల శివ కుమార్, గుజ్జల చంద్రశేఖర్, గుజ్జల హరి, గుజ్జల కష్ణ, మంగళ కేసన్నగారి రాము, షాహీనా, కరణం శ్రీనివాస్ ఫణిలను అరెస్టు చేశారు. వీరి నుంచి ఒక కారు, రెండు మోటార్ సైకిళ్లు, ల్యాప్‌టాప్, 5 మొబైల్ ఫోన్లు, రూ.35 వేల నగదును స్వాధీనం చేసుకన్నారు.

అప్పలను తీర్చలేక హత్య

నిందితుడు షేక్ మహమ్మద్ రఫీ, హత్యకు గురైన మహమ్మద్ అలీ ఇద్దరూ మంచి స్నేహితులు. ఇద్దరు కలిసి పలు వ్యాపారాలు చేశారు. ఈ వ్యాపారాల్లో నష్టం వచ్చింది. ఇందుకు కారణం నీవంటే నీవేనంటూ ఒకరిపై ఒకరు నెట్టుకోవడంతో ఇద్దరి మధ్య మనస్పర్థలు మొదలయ్యాయి. వ్యాపారాల్లో నష్టపోయిన డబ్బును చెల్లించాలని మహ్మాద్‌ఆలీ తరుచూ అడిగేవాడు. దీనికితోడు ఇతను తరుచూ మహమ్మద్ రఫీ ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులతో ప్రవర్తించే తీరు షేక్ మహమ్మద్ రఫీకి సరిపోయేది కాదు. ఈ క్రమంలో మహ్మాద్‌ఆలీని చంపేస్తే అన్ని సమస్యలూ పరిష్కారం అవుతాయని భావించాడు. అనుకున్నదే తడువుగా ధర్మవరం సుపారీ గ్యాంగ్‌తో సంప్రదించాడు. అందులో భాగంగా గత నెల 27వ తేదీన మహమ్మద్ అలీని తన భావ అయిన షేక్ సిద్ధిక్ అలీకి చెందిన ఫర్నీచర్ గోడౌన్‌కు పిలిపించి అక్కడ బాగా కొట్టారు. ఈ దెబ్బలు తాళలేక మహ్మద్ ఆలీ మరణించాడు.

దృశ్యం సినిమాను తలపించేలా నేరాన్ని మార్చేసే కుట్ర

హత్య అనంతరం ప్రధాన నిందితుడు షేక్ మహ్మద్ రఫీ దానినుంచి తప్పించుకునేందుకు దృశ్యం సినిమా తరహా కథను అల్లే ప్రయత్నం చేశాడు. హత్య అనంతరం మృతదేహాన్ని నిందితుడు కుటుంబ సభ్యులతో కలిసి మాయం చేసే ప్రయత్నం చేశాడు. మహమ్మద్ అలీ శవాన్ని కారులో తీసికెళ్లి కారు సహా గిద్దలూరు సమీపంలోని నల్లమల అటవీ ప్రాంతంలో పడేయాలని భావించాడు. అలా చేయడం వీలుకాకపోవడంతో తిరిగి మృతదేహాన్ని అంబులెన్స్‌లో అనంతపురంలోని నారాయణపురం ఇందిరమ్మ కాలనీలో మహమ్మద్ రఫీక్ నిర్మిస్తున్న కొత్త ఇంటికి తీసుకెళ్లారు. గత నెల 28వ తేదీ అర్ధరాత్రి దాటాక మృతదేహాన్ని నారాయణపురం సమీపంలోని శ్మశాన వాటికకు తీసికెళ్లి పెట్రోలు పోసి ఆనవాళ్లు లేకుండా కాల్చివేశారు. అనంతరం ఏమీ తెలియని వాళ్లలా ఇంటికి వచ్చారు. పోలీసుల విచారణలో వాస్తవాలు వెళ్లడికావడంతో ప్రధాన నిందితునితో పాటు సహకరించిన 11 మందిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ హత్యకు సంబంధించి ఎలాంటి ఆధారాలు లేకపోయినా యువకుడి మిస్సింగ్, హత్యేను ఛేదించి నిందితులను అరెస్టు చేసిన పోలీసు సిబ్బందిని ఎస్పీ అభినందించారు.


నిందితులను పోలీసు స్టేషన్‌కు తీసుకొస్తున్న పోలీసులు

అన్ని వర్గాల అభ్యున్నతికి అంబేద్కర్ విశేష కృషి

రాజ్యాంగానికి తూట్లు పొడుస్తున్న పాలకవర్గాలను ఎండగడదాం
అంబేద్కర్ వర్ధంతి సభలో కెవిపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఒ.నల్లప్ప

ప్రజాశక్తి-బుక్కరాయసముద్రం

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్.అంబేద్కర్ అన్ని వర్గాల అభ్యున్నతికి విశేష కృషి చేశారని కెవిపి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఒ.నల్లప్ప కొనియాడారు. అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచిన రిజర్వేషన్లకు తూట్లు పొడుస్తున్న పాలకవర్గాలను ఎండగడదామని పిలుపునిచ్చారు. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా బుధవారం బుక్కరాయసముద్రంలో గ్రామపంచాయతీ వర్కర్ల యూనియన్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి నల్లప్ప, సర్పంచి ఎ.పార్వతి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నల్లప్ప మాట్లాడుతూ అంబేద్కర్ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు, మహిళలకు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా అనేక సదుపాయాలు, రిజర్వేషన్లు కల్పించారన్నారు. మోదీ ప్రభుత్వం కులాలు, మతాల మధ్య చిచ్చుపెడుతూ కుల వివక్ష, అంటరానితనాన్ని పెంచి పోషిస్తుందన్నారు. ప్రజలు, కార్మికుల హక్కులను కాలరాసే ప్రభు త్వాలను ఎండగట్టేందుకు ఐక్యంగా ఉద్యమించాలని కోరారు. అంతకుముందు వర్కర్లు పంచాయతీ కార్యాలయం నుంచి అంబేద్కర్ విగ్రహం వరకూ అంబేద్కర్ చిత్రపటంతో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్ల యూనియన్ గౌరవాధ్యక్షులు ఆర్.ఎర్రకొండప్ప, అధ్యక్ష, కార్యదర్శులు బి.సుబ్రహ్మణ్యం, ఎర్నాగప్ప, వార్డు మెంబర్ సాకే కుళ్లాయప్ప, సిఐటియు నాయకులు సి.నాగేంద్ర, రైతు సంఘం నాయకులు సంజీవరెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పుల్లయ్య, పంచాయతీ కార్మిక సంఘం నాయకులు సుధాకర్, గంగన్న, వెంకటమ్మ, లక్ష్మీదేవి, బద్రి, పవన్‌కుమార్, నాగేంద్ర, నాగేష్, మారుతి, బాలప్ప, నాగరాజు, పెద్దన్న, తదితరులు పాల్గొన్నారు. అలాగే వైసిపి ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి సభ నిర్వహించారు. కార్యక్రమంలో జడ్పిటిసి నీలం భాస్కర్, సర్పంచి పార్వతి, వరికూటి కాటమయ్య, లక్ష్మీనారాయణ, రాచేపల్లి నాగభూషణం, నారాయణ, ఆది, నీలకంఠ, వజ్రం గండరాజు, చిన్న, నాగ, పాల్గొన్నారు.

అంబేద్కర్ బాటలో సిఎం జగన్ : నగర మేయర్

అనంతపురం కార్పొరేషన్ :

అంబేద్కర్ చూపిన బాటలోనే సిఎం జగన్ బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనా రిటీలు, మహిళల అభ్యున్నతికి కృషి చేస్తున్నారని నగర మేయర్ మహమ్మద్ వసీం పేర్కొన్నారు. స్థానిక నగర పాలక సంస్థ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి, నగరంలోని అంబేద్కర్ విగ్రహానికి మేయర్, డిప్యూటీ మేయర్, వైసిపి కార్పొరేటర్లు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మేయర్ మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలను కొనసాగించడమే ఆయనకు మనం అందించే నిజమైన నివాళి అన్నారు. సిఎం జగన్ దళితులను డిప్యూటీ సిఎం, మండలి ఛైర్మన్‌గా నియమించడంతో పాటు దళితులు సామాజికంగా, రాజకీయంగా, ఆర్థికపరంగా అభివృద్ధి చెందేలా పాలన చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో డిప్యూటీమేయర్ విజయభాస్కర్‌రెడ్డి, కార్పొరేటర్లు పాల్గొన్నారు.



నగరంలో అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న మేయర్, డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లు

వైసిపి కార్యాలయంలో..

అనంతపురం : నగరంలోని వైసిపి జిల్లా కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. నాయకులు మాట్లాడుతూ సిఎం జగన్ అంబేద్కర్ స్ఫూర్తితో సువర్ణ పరిపాలన చేస్తున్నారన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు రాష్ట్రంలో పెద్దపీట వేశారన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ ఛైర్మన్ హెచ్.నదీమ్‌అహ్మద్, ఎపిఎస్ఆర్‌టిసి జోనల్ ఛైర్మన్ మాల్యవంతం మంజుల, ఎడిసిసి బ్యాంకు ఛైర్మన్ లిఖిత, డిప్యూటీ మేయర్ కోగటం విజయ భాస్కర్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి గౌస్ బేగ్, సంయుక్త కార్యదర్శి ఆలమూరు శ్రీనివాసరెడ్డి, జిల్లా వక్ఫ్ బోర్డు ఛైర్మన్ రిజ్వాన్, జోనల్ ఇన్‌ఛార్జులు బోయ రాజారాం, రిలాక్స్ నాగరాజు, అనుబంధ విభాగాల జిల్లా అధ్యక్షులు మదన్ మోహన్‌రెడ్డి, పెన్నోబులేసు, అశోక్, పురుషోత్తం, సాకే శివశంకర్, సాకే కుళ్లాయిస్వామి, కార్పొరేటర్ కమల్ భూషణ్, చామలూరు రాజగోపాల్, సిటీ ప్రెసిడెంట్ సోమశేఖర్‌రెడ్డి, ధనుంజయయాదవ్, శ్రీనివాసులు, కృష్ణవేణి, భారతి, ఉషారాణి, రాగే హరిత, తదితరులు పాల్గొన్నారు.

జెఎన్‌టియులో ..

జెఎన్‌టియు పరిపాలనా భవంలో ఉపకులపతి రంగజనార్ధన అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. విసి మాట్లాడుతూ మాట్లాడుతూ అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని రూపకల్పన చేయడమే కాకుండా దేశ తొలి న్యాయశాఖ మంత్రి గా సేవలందించార న్నారు. ప్రతిఒక్కరూ అంబేద్కర్ అడుగు జాడల్లో నడవాలని సూచించారు. కార్యక్రమంలో డైరెక్టర్లు కేశవరెడ్డి, ఆచార్యలు ఈశ్వరరెడ్డి, సుబ్బారెడ్డి, సురేష్‌బాబు, చిత్రగురు, విశాలి, శోభబిందు, సుజాత, కిరణ్మయి, మాధవి, ఉద్యోగులు చంద్రమోహన్ రెడ్డి, అజిత, స్పోర్ట్స్ కౌన్సిల్ జోజిరెడ్డి, రామశేఖరరెడ్డి, జషిక సరిత, రాజు, బోధన, భోధనేతర, అవుట్ సోర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

గుత్తి : వివిధ రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు, ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో వేర్వేరుగా స్థానిక పత్తికొండ రోడ్డు కూడలిలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారిలో మున్సిపల్ ఛైర్పర్సన్ డి.వన్నూరుబి, ఎంపిపి జి.విశాలాక్షి, సిపిఎం మండల కార్యదర్శి బి.రామకృష్ణ, పట్టణ కార్యదర్శి వి.నిర్మల, యు.మల్లికార్జున, ఎన్.రేణుక, కవిత, మద్దిలేటి, సిపిఐ మండల కార్యదర్శి జి.రామదాసు, ఎమ్మార్పీఎస్ నేత ఎన్.ఈరన్న ఉన్నారు. పెన్షనర్ల భవన్‌లో అధ్యక్ష, ఉప కార్యదర్శులు కె.అబూబకర్, జన్నే కుళ్లాయిబాబు, గుత్తిఆర్ఎస్ లో బీఎస్పీ నాయకులు, అంబేద్కర్ భవనం వద్ద ఎమ్మార్పీఎస్ నాయకులు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు.

అనంతపురం : జై భీమ్‌రావ్ భారత్ పార్టీ, ఎంఆర్‌పిఎస్, ఉద్యోగులు, మైనార్టీ నాయకులు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వై.వీరనాగరాజు, ఎమ్మార్పీ ఎస్ రాష్ట్ర పొలిట్‌బ్యూరో సభ్యుడు టి.ఆదినారాయణ, సిపిఐ మండల అధ్యక్షుడు చింతా పురుషోత్తం, ఎంఆర్‌పిఎస్ మండల అధ్యక్షుడు కంబగిరి, వై.రాముడు, ఉద్యోగులు సిఆర్‌పిఎఫ్ బాలచంద్ర, విఆర్‌ఎ కె.రమేష్, హబీబ్, చంద్ర, రమేష్ పాల్గొన్నారు.

నార్పల : స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో జడ్పి వైస్ ఛైర్‌పర్సన్ నాగరత్నమ్మ, ఎంపిడిఓ దివాకర్ ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మండల పరిధిలోని శిద్దరాచర్ల గ్రామపంచాయతీ దుర్గం గ్రామం ఆర్‌డిటి పాఠశాలలో సర్పంచి సాకే రామాంజనేయులు ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో యుఆర్‌డి శైలజారాణి, సూపరింటెండెంట్ ఉమాదేవి, మేజర్ పంచాయతీ కార్యదర్శి అశ్వర్థనాయుడు, ఎంపిటిసి కాటమయ్య, విఆర్‌ఒలు పెద్దన్న, రామకృష్ణ, నాగరాజు, పంచాయతీ కార్యదర్శులు శ్రీనివాసులు, మల్లికార్జున, సూర్యకుమారి, వహీద, వివిధ గ్రామ పంచాయతీల వెల్ఫేర్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

గుంతకల్లు : అంబేద్కర్ ఆశయాలను కొనసాగినప్పుడే ఆ మహానేతకు నిజమైన నివాళి అని సిపిఎం పట్టణ కార్యదర్శి బి.శ్రీనివాసులు పేర్కొన్నారు. స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద విగ్రహానికి సిపిఎం ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాయకులు మాట్లాడుతూ దేశానికి దిశా, నిర్దేశం చేస్తూ రాజ్యాంగాన్ని రచించిన అపర మేధావి అంబేద్కర్ అని, ఆయన ఆశయాల సాధనకు పాలక ప్రభుత్వాలు కృషి చేయాలన్నారు.



బుక్కరాయసముద్రంలో అంబేద్కర్ చిత్రపటం వద్ద నివాళు లర్పిస్తున్న నల్లప్ప, తదితరులు

కార్యక్రమంలో కెవిపిఎస్ నాయకులు జగ్గలి రమేష్, రాము నాయక్, రైతు సంఘం నాయకులు దాసరి శ్రీనివాసులు, సిపిఎం నాయకులు కసాపురం రమేష్, అబ్దుల్లా, చంద్రశేఖర్ పాల్గొన్నారు. మున్సిపల్ ఛైర్‌పర్సన్ భవాని, కమిషనర్ మల్లికార్జున, రెవెన్యూ అధికారి నాసిర్ హుస్సేన్, ఇన్‌ఛార్జి అసిస్టెంట్ సిటీ ప్లానర్ అబ్దుల్ సత్తార్, మున్సిపల్ ఇంజినీర్లు, సిబ్బంది అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. పట్టణంలోని పలు రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాల నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఆత్మకూరు : మండల కేంద్రంలో కెవిపిఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా కార్యదర్శి ఎం.రామయ్య మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్లు 50 శాతం కల్పించాలని, అంటరానితనం నిర్మూలన, తదితర డిమాండ్లు పరిష్కరించా లని కోరారు. కార్యక్రమంలో కెవిపిఎస్ మండల నాయకులు సోమశేఖర్, సర్పంచి ఇగ్గిడి, వైసిపి నాయకులు పన్నూరప్ప, వెంకటేశులు, ఈశ్వరయ్య, అంజన్న, దళిత సంఘ నాయకులు పాల్గొన్నారు

ఉరవకొండ : డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమాన్ని బుధవారం ఉరవకొండలో డిఐహెచ్ఎస్, ఎమ్మార్పీఎస్, వైసిపి, సిపిఐ శ్రేణులు వేర్వేరుగా స్థానిక టవర్ క్లాక్ సర్కిల్‌లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ ప్రతిఒక్కరూ అంబేద్కర్ దారిలో నడవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో తిప్పేస్వామి, గోపాల్, చంద్రశేఖర్, టైలర్ సునీల్, ఎమ్మార్పీఎస్ నాయకులు పురుషోత్తం, అర్జున్, విజయ్, ఆనంద్, ఓబులేసు పాల్గొన్నారు.

పెద్దవడుగూరు : అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ అనుసరించాలని తహశీల్దార్ నాగభూషణ, ఎస్ఐ శ్రీనివాసులు సూచించారు. వారు స్థానిక అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమం లో ఎమ్మార్పీఎస్ నేత నగేష్, వెంకటనారాయణ, కత్తుల కొండయ్య, రామాంజనేయులు, రంగస్వామి పాల్గొన్నారు.

గుమ్మఘట్ట : స్థానిక యువకులు హైస్కూల్ ముందు ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వెంకటేష్, ఎంఆర్‌పిఎస్, బిసి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

కులగణన చారిత్రాత్మక నిర్ణయం : నగర మేయర్

ప్రజాశక్తి-అనంతపురం కార్పొరేషన్

వైసిపి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'కులగణన' ప్రక్రియ చారిత్రాత్మక నిర్ణయమని నగర మేయర్ మహమ్మద్ వసీం పేర్కొన్నారు. కులగణనపై బుధవారం నగరంలోని నగర పాలక సంస్థ కార్యాలయంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించి పలు సంఘాల నేతల అభిప్రాయాలు తెలుసుకున్నారు. మేయర్ మాట్లాడుతూ 92 ఏళ్ల తర్వాత చేపడుతున్న కులగణన వల్ల అన్ని కులాలకు సంక్షేమ పథకాలు చేరువయ్యే అవకాశం ఉంటుందన్నారు. ఈ నెల 9వ తేదీ నుంచి చేపట్టనున్న కులగణన సర్వేకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా సిఎం జగన్ పాలన కొనసాగిస్తున్నారన్నారు. సర్వే బృందాలు ప్రతి ఒక్కరినీ, ప్రతి కుటుంబాన్ని కలిసి వంద శాతం కుల గణన నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో పలువురు కార్పొరేటర్లు, నాయకులు, కుల సంఘాల నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

9 నుంచి కులగణన సర్వే : మున్సిపల్ కమిషనర్

రాయదుర్గం : ఈ నెల 9వ తేదీ నుంచి జరిగే కులగణన సర్వేకు పట్టణ ప్రజలు, ప్రజాప్రతినిధులు సహకరించాలని మున్సిపల్ కమిషనర్ వి.దివాకర్‌రెడ్డి కోరారు. స్థానిక మున్సిపల్ కార్యాలయ ఆవరణలో బుధవారం మేధావులు, వివిధ కుల పెద్దలతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. కమిషనర్ కులగణన సర్వే ఎలా చేయాలో వివరించారు. కుల సంఘ పెద్దలు, వార్డు సభ్యులు చేసిన సూచనలను పరిగణనలోకి తీసుకున్నారు. సమావేశంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ పొరాలు శిల్ప, వైస్ ఛైర్మన్లు శ్రీనివాస్‌యాదవ్, వలిబాషా, కౌన్సిలర్లు, బిసి, ఎస్సి, ఎస్టి, హస్టళ్ల వార్డెన్లు, అధికారులు పాల్గొన్నారు.

సామాజిక న్యాయం కోసమే కులగణన

పామిడి : ప్రభుత్వం సామాజిక న్యాయం కోసం కట్టుబడి ఉందనిఎంపిపి భోగాతి మురళీరెడ్డి తెలిపారు. కులగణన ఆవశ్యకతపై బుధవారం స్థానిక రెవెన్యూ కార్యాలయంలో ఎంపిడిఓ ప్రభాకర్‌నాయక్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఎంపిపి మాట్లాడుతూ కులాల వారీగా జనాభా, వారి ప్రస్తుత సామాజిక, విద్య, ఆర్థిక పురోభివృద్ధి తెలుసు కోవడానికి కులగణన చేయాలన్నారు. సమావేశంలో డిప్యూటీ తహ శీల్దార్ లక్ష్మీనారాయణరెడ్డి, ఐఒఆర్‌డి శశికళ, మధుసూదన్‌రెడ్డి, జోజోడేకుమార్, సచి వాలయ సిబ్బంది, నాయకులు పాల్గొన్నారు.



సమావేశానికి హాజరైన మేయర్ వసీం, కార్పొరేటర్లు

కులగణన పక్కాగా చేపట్టాలి : ఎంపిడిఓ

నార్పల : కులగణన సర్వేలో ఎలాంటి తప్పులకు తావు లేకుండా పకడ్బందీగా చేపట్టాలని ఎంపిడిఓ దివాకర్ అధికారులను ఆదేశించారు. కులగణన సర్వేపై బుధవారం ఎంపిడిఓ ఆధ్వర్యంలో స్థానిక ఎంపిడిఓ కార్యాలయం నుంచి ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎంపిడిఓ కార్యాలయంలోని సమా వేశ మందిరంలో కులగణన సర్వేపై మండల ప్రజాప్రతినిధులు, అధికారులతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు.సమా వేశంలో జడ్పి వైస్ ఛైర్‌పర్సన్ నాగరత్నమ్మ, ఎంఇఒలు కృష్ణయ్య, నారాపరెడ్డి, ఎఎస్ఐ కృష్ణయ్య, యుఆర్ డి శైలజారాణి, వైస్ ఎంపిపి మల్లేశ్వరయ్య, ఎంపిటిసిలు శంకర్‌యాదవ్, కాటమయ్య, రాజారెడ్డి, పద్మాకర్‌రెడ్డి, సర్పంచులు రామాంజనేయులు, పుల్లారెడ్డి, రాంభూపాల్ రెడ్డి, విఆర్‌ఒలు పాల్గొన్నారు.

అగ్రిగోల్డ్ బాధితుల సత్యాగ్రహ దీక్ష

ప్రజాశక్తి-ఉరవకొండ

అగ్రిగోల్డ్ కస్టమర్స్, ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం అగ్రిగోల్డ్ బాధితులు స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఆవరణలో సత్యాగ్రహ దీక్షలు చేపట్టారు. సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి సిద్దేశ్వర మాట్లాడుతూ ఇకనైనా పాలకులు కళ్లు తెరిచి బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. సిపిఐ తాలూకా కార్యదర్శి మల్లికార్జున మాట్లాడుతూ లక్షలాది మంది అగ్రిగోల్డ్ బాధితుల ఆక్రందనలు సిఎం, మంత్రులు, ఎంపిలకు వినిపించకపోవడం శోచనీయమన్నారు. ప్రభుత్వం అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. దీక్షకు సిపిఎం మండల కార్యదర్శి మధుసూదన్, ప్రజా సంఘాల నాయకులు సంఘీభావం తెలిపారు. దీక్షలో వ్యకాస జిల్లా సహాయ కార్యదర్శి చెన్నరాయుడు, సిపిఐ నాయకులు సుల్తాన్, తలారి మల్లికార్జున, వన్నూరమ్మ, అసోసియేషన్ మండల అధ్యక్షులు తిమ్మరాజు, మహేష్, ప్రభాకర్, గౌరప్ప, పురుషోత్తం, అచ్యుతరావు, ప్రకాష్, తుకారం, రంగస్వామి, నాగరాజు పాల్గొన్నారు.